# CHALAPATHI INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY

(AUTONOMOUS)

**Approved by AICTE,Affiliated to Acharya Nagarjuna University,Recognized by UGC under section 2(f)**

**Accredited by NBA,NAAC with 'A' grade,ISO 9001:2015 Certified Institution**

**Chalapathi Nagar,Lam,Guntur-522034,A.P**

**EVENT:** Two Day workshop on **Source code Management using Git and GitHub**

**DATE**: 18th March-2021 and 19th March-2021

**Guests:** K.Keerthi, K.V.Vanitha, Ch.Swathi, M.Srilatha, P.Ambika, M.Bhavya Technical Skill Thinners




## నైపుణ్యాలతో ఉపాధి అవకాశాలు లభిస్తాయి

### చలపతి ఇంజనీరింగ్ కళాశాల సీఈవో డాక్టర్ రవీంద్రబాబు

లాం(తాడికొండ), మార్చి 19: నైపుణ్యాలతో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని చలపతి ఇంజనీరింగ్ కళాశాల సీఈవో డాక్టర్ బి.రవీంద్ర బాబు అన్నారు. లాం చలపతి ఇంజనీరింగ్ కళాశాలలో ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా వారి సంయుక్త ఆధ్వర్యంలో సోర్స్ కోడ్ మేనేజ్‌మెంట్ యూజింగ్ గిట్ అండ్ గిట్ హబ్ అను అంశంపై రెండు రోజుల శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు. శుక్రవారం శిక్షణా శిబిరం ముగింపు సందర్భంగా ముఖ్యఅతిథిగా కళాశాల సీఈవో బి.రవీంద్ర మాట్లాడారు. విద్యార్థులకు రాయితీపై ఉచితంగా సర్టిఫికేషన్ కోర్సులు నిర్వహించటం జరుగుతుందన్నారు. కళాశాల పిన్సిపాల్ డాక్టర్ ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ సాంకేతికంగా మారుతున్న పరిణామాలని దృష్టిలో పెట్టుకొని దానికి అనుగుణంగా విద్యార్థులు తయారవ్వాలని చెప్పారు. శిక్షణా తరగతుల వలన విద్యార్థులు నైపుణ్యాలు సొంతం చేసుకొని ఉద్యోగాలు సాధించవచ్చునని వివరించారు. విద్యార్థులకు శిక్షణ కార్యక్రమంలో గిట్, గిట్ హబ్ బేసిక్ కమాండ్స్, స్టేజింగ్ ఏరియా, ట్రాకింగ్ ఫైల్స్, క్లానింగ్ ఫ్రమ్ వెబ్, లోకల్ అండ్ మెయిన్ రిపోజిటరీస్, పుల్ అండ్ రిమోట్ రిక్వెస్ట్ అను అంశాలపై ట్రైనర్లు ఎం.శ్రీలత, పీ.అంబికా, ఎం.భవ్య, ఎం.రుతమ్మ, కే.కీర్తి, కే.వీ.కవిత, స్వాతి, విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ కే.కిరణ్‌కుమార్, 180మంది విద్యార్థులు పాల్గొన్నారు.